రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే వేముల వీరేశం



చెర్వుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్

కేతేపల్లి, అక్టోబర్ 19 : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మం డలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌తో కలిసి శనివారం ఆయన ప్రారం భించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచిం చారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, తాసీల్దార్ మధుసూ దన్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు గుత్తా మంజులా మాధవరెడ్డి, పి.శేఖర్, నాయకులు కోట మల్లి కార్జునరావు, బొజ్జ సుందర్, జె.వెంకటనర్స య్యయాదవ్, ఎడ్ల రమేశ్, ఎడ్ల ప్రవీణ్‌కు మార్ పాల్గొన్నారు.

జిల్లాలో 243 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ప్రారంభం : డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు

చిట్యాల, అక్టోబర్ 19 : జిల్లాలో మొత కతం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 243 కేంద్రాలను ప్రారంభిం చినట్లు డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండ లంలోని వట్టిమర్తి, ఉరు మడ్ల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా సన్న ధాన్యం కొను గోలుకు 42 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని తెలిపారు. కార్య క్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేశ్ గౌడ్, ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి, మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

● మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, భాస్కర్‌రావు, నోముల భగత్

మిర్యాలగూడ/ చందంపేట/ హాలియా, అక్టోబర్ 19 : వానాకాలంలో రైతు భరోసా లేనట్లేనని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొం డ నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్‌కుమార్ శని వారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. రైతు లకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయా నికి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యా లయం వరకు ర్యాలీ నిర్వహిస్తామని, అనం తరం ధర్నా చేపడతామని మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయ కులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

యువజన కాంగ్రెస్ నాయకుడు బీఆర్ఎస్‌లో చేరిక

మహేశ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, అక్టోబర్ 19 : మండల కేంద్రానికి చెందిన యువ జన కాంగ్రెస్ నాయకుడు పెద్ది మహేశ్‌గౌడ్ శనివారం ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. ఆయనకు మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, నాయకులు పోగుల నర్సింహ, పెద్ది బాలనర్సయ్య గౌడ్, అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, చౌగోని జనార్దన్, అంజయ్య, సాయి, నర్సింహ, పెద్ది మల్లేశ్‌గౌడ్, గోలి శివ పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి జడ్పీ మాజీ చైర్మన్ బండ పరామర్శ

సత్తయ్యను పరామర్శిస్తున్న బండ నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 : మండలంలోని నక్కలపల్లి గ్రామా నికి చెందిన మాజీ ఎంపీటీసీ చేనేటి సత్తయ్య మాతృమూర్తి పెంటమ్మ శనివారం అనారో గ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగ య్య గ్రామానికి వెళ్లి పెంటమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యు లను పరామర్శించారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఆంజనేయ విగ్రహానికి ప్రత్యేక పూజలు

హోమంలో పాల్గొన్న చాడా కిషన్‌రెడ్డి

శాలిగౌరారం, అక్టోబర్19: శాలిగౌరారం ప్రాజెక్టు సమీపం లోని సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి సంవత్సరం పూర్తయిన సంద ర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి, విగ్రహ దాత చాడ కిషన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమం, అభిషేకాలు, యజ్ఞం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మక ర్తలు శేషం రత్నమాచార్యులు, జగన్‌మోహ నాచార్యులు, రామచంద్రాచార్యులు, మాజీ ఎంపీటీసీ వడ్లకొండ భిక్షం, కూరం వెంకన్న, వాడపల్లి జగన్ భక్తులు పాల్గొన్నారు.

గురుకులంలో విద్యార్థినికి అస్వస్థత

చికిత్స పొందుతున్న శిరీష

మిర్యాలగూడ, అక్టోబర్ 19: పట్టణం లోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పురుగుల మందు తాగి శుక్రవారం అస్వస్థతకు గురైంది. పాఠ శాల ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలానికి చెందిన విద్యార్థిని శిరీష గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన ఆమె శుక్రవారం తన తండ్రి సైదాతో కలిసి పాఠశాలకు వచ్చింది. సాయంత్రం 6గంటల సమయంలో విద్యా ర్థిని అస్వస్థతకు గురి కావడంతో గమనించిన ఉపాధ్యాయులు ఏఎన్ఎంతో ప్రథమ చికిత్స చేయించారు. తాను ఇంటి వద్ద పురుగుల మందు తాగినట్లు విద్యార్థిని తెలుపడంతో ఉపాధ్యాయులు ఆమెను పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థిని వద్ద లెటర్ లభ్యమైం దని, ఈ విషయంపై శనివారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఉపాధ్యా యులు వెల్లడించారు.

ఖుదాభక్ష్‌పల్లి కార్యదర్శిపై విచారణ

మర్రిగూడ,అక్టోబర్ 19 : మండలంలోని ఖుదాభక్ష్‌పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఆరోపణలపై శనివారం ఎంపీడీఓ జి. చినమునయ్య, ఎంపీఓ రవికుమార్ విచారణ నిర్వహించారు. విధులకు సరిగా హాజరుకా వడం లేదని, అక్రమాలకు పాల్పడుతున్నా డని గ్రామస్తులు గత నెల 23న జిల్లా కలెక్టర్, ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై అధికారులు విచారణ జరిపారు. విచారణ నివేదికను డీపీఓకు అందిస్తామని ఎంపీఓ రవికుమార్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★Req. Cashier, Female Waiter, South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498.
NT-334839-All

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-336725-All

LAND FOR SALE
★45 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. సూర్యాపేటకు 21 Km. దూరంలో గడ్డిపల్లి గ్రామం, గరిడేపల్లి మండలంనందు. Ph: 9697996996, 6305404711.
NT-335097

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

● సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపుకలెక్టర్

మిర్యాలగూడ, అక్టోబర్ 19: మిర్యాల గూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎల్ఆర్ ఎస్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఎంపీడీ ఓలు, తాసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. డివిజన్ వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నెల రోజుల్లో వాటిని క్లియర్ చేయాలని ఆదేశించారు.

కేజీబీవీలో టీచర్ పోస్టుల భర్తీ

టీచర్లకు ఉత్తర్వులు అందిస్తున్న అదనపు కలెక్టర్

రామగిరి, అక్టోబర్ 19: కస్తూర్బా గాంధీ విద్యాలయల్లో ఖాళీగా ఉన్న ప్రత్యే కాధికారులు, పీజీసీఆర్‌టీ, సీఆర్‌టీ, పీఈటీ పోస్టులను జనరల్ మెరిట్ జాబి తాలో 1:1లో ఎంపికైన అభ్యర్థులతో శని వారం భర్తీచేశారు. అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్ డీఈఓ కార్యాలయంలో అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్‌కు 50 మంది అభ్యర్థులు హాజ రుకాగా మెరిట్ ఆధారంగా పోస్టులను భర్తీ చేసినట్లు డీఈఓ భిక్షపతి వెల్లడించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పెండ్యాల సరిత, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించిన టీచర్

తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్న ఉపాధ్యాయురాలు నీరజ

రామగిరి, అక్టోబర్ 19: ఇటీవల నిర్వహిం చిన డీఎస్సీ-2024లో నకిరేకల్‌కు చెందిన కె. నీరజ ఎస్‌జీటీగా ఉద్యోగం సాధించి నల్లగొండ లోని పద్మానగర్ ఎంకేవీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాధ్యతలు చేపట్టారు. నల్లగొండకు తన నివాసం మార్చిన నీరజ తమ పిల్లలను తాను పనిచేసే ప్రభుత్వ బడిలోనే చదించాలని నిర్ణయించుకున్నారు. దాంతో ప్రైవేటు బడి నుంచి టీసీ తీసుకొని శనివారం పాఠశాలలో చేర్పించారు. ఆమె ఇద్దరు పిల్లల్లో ప్రాగ్నిశను 1వ తరగతి, స్వాతిక్ వైభవ్ 3వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, అందుకే తన పిల్ల లను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు నవ్వా దమనేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు డిజిటల్ టీవీ అందజేత

మునుగోడు,అక్టోబర్19 : మండలంలోని పులిపలుపుల యూపీఎస్ పాఠశాలకు ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శనివారం డిజి టల్ టీవీని అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

వ్యవసాయశాఖ డివిజన్ అధికారి రవీందర్

హాలియా, అక్టోబర్ 19 : ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధ నలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుం టామని హాలియా డివిజన్ వ్యవసాయ అధి కారి వెంకట రవీందర్ హెచ్చరించారు. శని వారం ఏఓ సరితతో కలిసి హాలియాలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువు లు, పురుగుల మందులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులివ్వాలని ఆదేశించారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ

పెద్దవూర, అక్టోబర్ 19: మండల కేంద్రం లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను శనివారం ఏటీడీఓ శ్రీనివాస్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు డి.బాలాజీ, వార్డెన్ కొల్లు బాలకృష్ణ ఉన్నారు.

జూనియర్ కళాశాలలో అధ్యాపకులను నియమించాలి : ఎస్ఎఫ్ఐ

హాలియా, అక్టోబర్ 19 : హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ శనివారం విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలైనా కళా శాలలో మ్యాథ్స్, బోటనీ చెప్పే వారు లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ విద్యావ్యవస్థ దిగజారిందన్నారు. కార్యక్ర మంలో సంఘ నాయకులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కూలిన సిమెంట్ గోడ

మిర్యాలగూడ, అక్టోబర్ 19: పట్టణం లోని సాగర్ రోడ్డు వెంటలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ బోర్డు పడ డంతో సిమెంట్ గోడ కూలింది. ఆ సమ యంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమా దం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు.

సీతారాములుకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ



లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నాయకులు

చిట్యాల, అక్టోబర్ 19 : సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరు పల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ, అక్క గంజి రంగమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగ దీశ్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి శనివారం చిట్యా లలో వారి ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్సీ సీతా రాములుతో పాటు సోదరుడు రఘునాథాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలియజేశారు. వారి వెంట వ్యవ సాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు జిట్ట బొందయ్య, నార బోయిన శ్రీనివాసులు, కోనేటి ఎల్లయ్య, ఆగు అశోక్, ఎండీ అబ్బాస్, మన్నన్ ఉన్నారు.

అధికారులు బాధ్యతతో పని చేయాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

అడవిదేవులపల్లి, అక్టోబర్ 19: మండలాభివృద్ధికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయా లని, లేని పక్షంలో బదిలీపై వెళ్లా లని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వ హించిన ప్రజాపాలన కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావే శంలో పాల్గొని మాట్లాడారు. రెండు సంవత్స రాల్లో దున్నపోతుల గండి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి మండలంలో ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా కృషి చేస్తానన్నారు. కార్య క్రమంలో మండల ప్రత్యేకాధికారి డి.దస్రూ నాయక్, తాసీల్దార్ సురేశ్, డీసీసీబీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు పొదిల శ్రీను, పార్టీ మండలాధ్యక్షుడు రమా వత్ బాలు, నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు పరిహారం అందిస్తాం

మిర్యాలగూడ : పట్టణంలోని శాంతినగ ర్‌లో శుక్రవారం సాయంత్రం పిడుగుపాటుకు గురై ఇండ్లు దెబ్బతిన్న బాధితులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శనివారం పరామర్శించారు. నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం పరి హారం అందేలా కృషి చేస్తానన్నారు.

సాగర్ ప్రాజెక్టును సందర్శించిన సీడబ్ల్యూసీ అధికారులు

డ్యాంను పరిశీలిస్తున్న సీడబ్ల్యూసీ అధికారులు

నందికొండ, అక్టోబర్ 19 : నాగార్జునసాగర్ ప్రాజెక్టును సీడ బ్ల్యూసీ సభ్యులు శనివారం సంద ర్శించారు. కృష్ణా, గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్, సెంట్రల్ వాటర్ కమి షన్ చీఫ్ ఇంజినీర్ నిత్యానంద్ ముఖర్జీ ఆధ్వర్యంలో బృందం సభ్యులు సాగర్ డ్యాం, క్రస్ట్ గేట్లు, గ్యాలరీ, స్పిల్‌వే ద్వారా నీటి విడు దలను పరిశీలించారు. డ్యాంలో నీటి సామర్థ్యం, ఎడుమ, కుడి కాల్వలకు, జలవిద్యుత్ కేంద్రాల ద్వారా విడుదల అవుతున్న నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతాల్లో నీటి నిల్వ, నీటి ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను తెలియజేసే టెలీ మెట్రీ విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించామని, ప్రస్తుతం సాగర్‌ను సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ఎగ్జిక్యూటివ్ ఇంజి నీర్ ధీరజ్ సింగల్, సాగర్ ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, అక్టోబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాగానే సీజన్‌కు ఎకరాకు రూ.7,500 రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఇవ్వక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఏటా పంట వేసే సమయానికి రైతులకు రైతుబంధు సాయం అందించేదన్నారు. కార్యక్రమంలో ఎర్రవెల్లి గంగాధర్, రాయించు నరసింహ, చిలుకల మురళీయాదవ్, మహేశ్వరం నరేశ్, శైలేందర్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభ్యం

దేవరకొండరూరల్, అక్టోబర్19 : నాలుగు రోజుల క్రితం అదృశ్యమైన మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన మాడెం ఈదయ్య అలియాస్ మున్నా ఆచూకీ శనివారం లభించింది. ఈదయ్య ఈ నెల 14న బైక్‌పై శ్రీశైలం వెళ్తూ అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అమ్రాబాద్ పోలీస్, అటవీ శాఖ అధికారులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం మహ బూబ్‌నగర్ జిల్లా వంగూరుమండలంలోని వంగూరు గేటు వద్ద గ్రామస్తులకు కనిపించడంతో వారు పోలీసులకు సమా చారం అందించారు. అతడి అదృశ్యానికి గల కారణాలపై విచా రణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొననున్న మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ, అక్టోబర్ 19: కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22న న్యూఢిల్లీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, రీ సర్వే ఫర్ అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ అనే అంశంపై జరిగే అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ పాల్గొననున్నారు. ఈ మేరకు ఆశాఖ సంయుక్త కార్యదర్శి కునాల్ సత్యర్థి నుంచి కమిషనర్‌కు ఆహ్వానం అందింది. ఈ వర్క్‌షాప్‌లో తెలంగాణ నుంచి 8 మంది కమిషన్లు పాల్గొంటున్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నిడమనూరు, అక్టోబర్19 : మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును శనివారం నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అందించారు. గ్రామానికి చెందిన దారం నాగార్జునకు రూ.15,500, తెలకపల్లి నాగమణికి రూ.15వేల చెక్కులు మంజూరు కాగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆలంపల్లి మైసయ్య, మేరెడ్డి వెంకటరమణ, పగిళ్ల శివ, అన్నెబోయిన లక్ష్మీనారాయణ, సింగం రామలింగయ్య పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో వాక్ ఫర్ ఫ్రీడమ్

చందంపేట(దేవరకొండ), అక్టోబర్ 19 : దేవరకొండ పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో శనివారం వాక్ ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్జీఓ ఆస్ట్రేలియా ఏ 21, ది మూమెంట్ ఇండియా ముంబై సహకారంతో గ్రామజ్యోతి సొసైటీ, ఎన్జీఓ ఇందిరా మహిళా చైతన్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యురాలు లోకసాని మన్మథరెడ్డి మాట్లాడుతూ బాలికలను చదువుల్లో ప్రోత్సహించాలని, బాల్య వివాహాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ సావిత్రి, నిమ్మయ్య, దామోదర్‌రెడ్డి, శ్రీను, హనుమంతు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కార్యవర్గం ఎన్నిక

కట్టంగూర్, అక్టోబర్ 19 : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నియో జకవర్గ కన్వీనర్‌గా మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన ముడుసు భిక్షపతి, మండల అధ్యక్షుడిగా కురుమర్తికి చెందిన గండమల్ల అంతయ్య ఎన్ని కయ్యారు. శనివారం నకిరేకల్‌లో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో వారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

జిల్లా కబడ్డీ జట్టుకు మోడల్‌స్కూల్ విద్యార్థులు

శాలిగౌరారం, అక్టోబర్ 19 : జిల్లా కమడ్డీ జట్టుకు మండలంలోని వల్లాల గ్రామ మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీడీ బొడ్డు మల్లేశ్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17, 18న నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ కళాశాలలో నిర్వహించిన నల్లగొండ డివిజన్ స్కూల్ గేమ్స్‌లో అండర్ 17 కబడ్డీ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎం.త్రివేణి, అండర్ 14 విభాగంలో యశ్వంత్ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థు లను పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ అభినందించారు.

జిల్లాస్థాయి ఖోఖో పోటీలకు న్యూకిడ్స్ విద్యార్థి

హాలియా, అక్టోబర్ 19 : జిల్లాస్థాయి ఖోఖో పోటీలకు హాలియా న్యూకిడ్స్ పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మనాది శ్రీలత శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న హాలియాలో జరిగిన డివిజన్ స్థాయి స్కూల్‌గేమ్స్‌లో పాఠశాలకు చెందిన హరినాథ్ ప్రతిభ కనబర్చి జిల్లాస్థా యికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థిని పాఠశాల చైర్మన్‌తో పాటు పీఈటీ రమేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

వాలీబాల్ జట్టుకు మైనార్టీ గురుకుల విద్యార్థి ఎంపిక

గుర్రంపోడు, అక్టోబర్ 19: మండలంలోని పిట్టలగూడెం గ్రామంలోని మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థి మనోహర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీ లకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఫారూక్ ఒక ప్రకటనలో తెలి పారు. నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో శనివారం జరిగిన డివిజన్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని ప్రిన్సిపాల్, వార్డెన్ సయ్యద్ మియా, పీఈటీ శ్రీను అభినందించారు.

ఆర్‌జీఏ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

వేములపల్లి, అక్టోబర్ 19: ఆర్‌జీఏ చారిటబుల్ ట్రస్ట్ మిర్యాలగూడ బ్రాంచ్ మేనేజర్ కెతావత్ మునిసింగ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మొల్క పట్నం గ్రామంలో హరిజనవాడ పాఠశాల విద్యార్థులకు, బుడగజంగాల కాల నీలోని 20 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దైద సాల్మన్‌రాజు, దైద రవీందర్, మున్నానాయక్, సుజాత, ఆశ, దైవ సోములు, నాగునాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ నీటి సహాయకుల శిక్షణ

వేములపల్లి, అక్టోబర్ 19: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు రోజులుగా జరుగుతున్న వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల గ్రామ నీటి సహా యకుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మిషన్ భగీరథ డీఈఈ ఎం.వెంకట్‌రెడ్డి సర్టిఫికెట్లు అందించారు.

రేపు, ఎల్లుండి ఎంజీయూలో కబడ్డీ పోటీలు

రామగిరి, అక్టోబర్ 19: మహాత్మాగాంధీ యూనివర్సిటీలో అంతర యూనివర్సిటీ కబడ్డీ, తైక్వాండో పోటీలను ఈ నెల 22, 23న నిర్వహిస్తున్నట్లు వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి హరీశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 22న తైక్వాండో, 23న కబడ్డీ పోటీలుంటాయని వెల్లడించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్19 : మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన గీత కార్మి కుడు పల్లా రాములు (60) గత నెల 20న తాటి చెట్టుపైనుంచి పడిపోవడంతో గాయాల య్యాయి. కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తర లించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల భవనాలను ప్రారంభించాలని ధర్నా

మిర్యాలగూడ, అక్టోబర్ 19: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల భవనాలను వెంటనే ప్రారంభిం చాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య మాట్లా డుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల భవనాల నిర్మాణాలు పూర్తయినప్పటికీ ప్రారంభించి ఆయా సంఘాలకు అప్పగించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో తిరుమల గిరి అంజి, పోతుగంటి కాశీ, గోపాల్‌దాసు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు నెరవేర్చాలి : సీపీఎం

చండూరు,అక్టోబర్ 19:కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే ఆమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక ర హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జర్రిపోతుల ధనుంజయ, నాయకులు చిట్టిమల్ల లింగాయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియాబేగం పాల్గొన్నారు.

అలరించిన 'ఖవ్వాలి'

ఖవ్వాలీ ఆలపిస్తున్న కళాకారులు

రామగిరి, అక్టోబర్ 19: నల్ల గొండలోని గడియారం సెంటర్ లోని ఉన్న హజ్రత్ సయ్యద్ లతీఫుల్లాషా ఖాద్రి ఉర్సులో భాగంగా శనివారం రాత్రి ఖవ్వాలీ నిర్వహించారు. ఔరం గాబాద్‌కు చెందిన సయ్యద్ అఖిల్ వార్సీ సూఫీ, ఫర్వీన్ సుల్తానా బృందం ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్ర మంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ముస్లింలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

చందంపేట, అక్టోబర్ 19 : చందంపేట మండలంలోని బొల్లారంపట్టి గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లచ్చు బావోజీ గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, పంటలు సంవృద్ధిగా పండాలని పోటెద్దును దేవాలయానికి సమర్పించుకున్నారు. లచ్చిరాంనాయక్, లాల్‌సింగ్‌నాయక్, చంద్ర బాబు, మకట్‌లాల్ పాల్గొన్నారు.

చండూర్ హైస్కూల్ హెచ్ఎంపై డీఈఓకు ఫిర్యాదు

రామగిరి/చండూర్, అక్టోబర్ 19: చండూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎడ్ల భిక్షం పాఠశాలలో పని చేసే మధ్యాహ్న భోజన కార్మికులను అసభ్య పదజాలంతో దూషిస్తూ వేధిస్తు న్నారని, అతడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యార్థి సంఘాల నాయకులు శనివారం డీఈఓ భిక్షపతిని కలిసి ఫిర్యాదు చేశారు. తమకు సంబంధిం చిన బిల్లులు చెల్లించడం లేదని, ఈ విషయమై ప్రశ్నిస్తే సంఘం సభ్యులను తొలగించి వేరే వ్యక్తు లతో భోజనం వండిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ విషయమై విచారణ నిర్వహించి అతడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్, సంఘం నాయకులు ఆకారపు నరేశ్, నవదీప్, శేఖర్, కిరణ్, జగదీశ్, మని మద్దె యాదయ్య, ఆలంపల్లి కొండన్న పాల్గొన్నారు.